పాఠకమహాశయులారా!

ఈ నాటకమును వారమురోజులలో వ్రాసి ముద్రింపించుటచే చాలా లోపములు కలిగియుండవచ్చును, గనుక మరు ముద్రణములో సవరించుకొనగలనని నా మనవి.

ఇట్లు
గ్రంథకర్త

హెచ్చరిక

ఇందలి సర్వహక్కులూ నావే ఇందలి భావములు కానీ, భాగములు కానీ నాయనుమతి లేనిదే యెవ్వరూ యే విధముగా వుపయోగించుకొనకూడదు. ఇందుకు భిన్నముగా ప్రవర్తించిన వారిపై తగుచర్య తీసుకొనబడును.

ఇట్లు
గ్రంథకర్త

ఇందువచ్చు పాత్రలు

(1) భానుకవి (కవి)
(2) గిరి (టోపీరాయుడు)
బాలయ్య

ఓం

వి ద్యా ప తి

1

[నడివయసు్స దాటిన జాలయ్య బుజాన గోనెసంచిని వేసుకొని ఒక చేతిలో త్రాచును మరియొక చేతిలో తూనిక రాళ్ళను తీసుకొని బజారున ప్రవేశించి]

పాత పుస్తకాలున్నా, న్యూసు పేపర్లున్నా, గోనెసంచు లున్నా, ఖాళీడబ్బాలున్నా ఖరీదు చేస్తానండోయ్! [అని కేకలు వేయుచూ ప్రవేసిస్తూండగా యెదురుగా గిరిరావు ప్రవేసించి]

గిరి:— ఎవరివోయ్‌నీవూ...?...

జాల:— నేను జాలుణ్ణికానా మహాత్మా!

గిరి:— (నోచ్చెర్లు కొడుతూ) అరెరెరెరే! నీవటోయ్!

జాల:— (చంకలుగొడుతూ) హెహెహె! చిత్రం!

గిరి:— మనవూరును యేమిచేసొచ్చావూ...? అపర గోవింద రాజులస్వామివారిలాగా యీవూళ్లో సాక్షాత్కరించా వెందుకోయ్! నీవుకూడా చీకటివ్యాపారములో దోచు కొనిన పాసుక్వాలిటీ గాలి రూపాయలను కొలచికొలచీ విసుకెత్తి విశ్రాంతికి రాలేదుకదా!

జాల.— మీరు చెప్పినట్లు లోగడ బ్లాకు మార్కెట్టులో దోచుకొని వ్రాసినమాట వాస్తవమే కాని మధ్యలో కాటక మార్కెట్టు దురదవురుగా వహించి నిలువ చేసుకొనిన సరుకుతో సహా తొలిచిపారేసింది. కాబట్టి దానికోసలాము గొట్టి గత్యంతరం లేక యిప్పుడీ రక ముగా బ్రతుకు తెరవుకోసరం బయలుదేరి వస్తూన్నా నోయ్ గిరీజ్

గిరి:—ఔ తేఫస్టే! బలాదూర్ తిరుగుడు తిరగకుండా బ్రతుకు తెరువు చూసుకోవడం మరీమంచిదేగా! ఇంతకూ నీవు సేకరించే సరుకేమిటీ! అనలు నీసమాచారమేమిటి!

జాల:— చదివి పారేసిన దిన వార పత్ర పత్రికలూ, త్రోసి పారేసిన పుస్తకాలూ, వాడిపారేసిన డబ్బాలూ, తీసి పారేసిన గోనెసంచులూ వగైరా సరుకునుకొని మారు బేరానికి అమ్ముకొని జీవిస్తున్నాను.

గిరి:— అచ్ఛా! నీవిప్పుడే వ్యాపారమును చేయ నుద్యుక్తు డవైతున్నావో సేమ్ డిటో వ్యాపారములోనే యధిక లాభాలొచ్చే యేర్పాట్లు చేయమంటేకూడా చేస్తాను. సరేనా...?...

జాల:— శిరసా వహిస్తాను చేయండి బాబూ!

గిరి:— బేజాన్‌గా చేస్తాను యటచూడు! ఆవొచ్చువానిని నీవెరుంగుదువా...?

జాల:— (చూచి) ఎందుకెరగనూ; బాగా యెరుగుదును. ఈగ్రామములో భానుకవిని యెరుగనివారుంటారా

గిరి:—వాడింట్లో యెన్నిపుస్తకాలున్నాయనుకున్నావూ...?

జాల:— ఔనౌను విన్నాను. ఉన్నమాట వాస్తవమేనట.

గిరి:— ఆపుస్తకాలను చూస్తే వాడి భార్యకు తగని చికాకుట, ఆసంగతికూడా విన్నావా...?

జాల:— అదే యిప్పుడు వినాలసినది గురురాయా!

గిరి:— సరే వినిపిస్తాను ముందు వానిని దాటిపోనియ్యి.

జాల:— చిత్తం! ఈమూలకు కొంచెం వైదొలగుదాంరాండి.

[గిరి జాలయ్య గారలు తొలగుదురు, నిరాశాపూరిత నయనాలతో శుష్కించిన దేహముతో జీర్ణచేనేత చేలములతో షుమారు ముప్పదివత్సరముల ప్రాయముగలిగిన భానుకవి ప్రవేశించును]

భాను:— సారస్వత సౌధ ప్రాంగణాలల్లో సామరస్యముతో సంచరింపాలెనని తలంచే సహోదర సహోదరీమణులున్నారా! ఏరీ...!

కనుపడరేల మారచన ♦ కర్తలసారము పిండిచూచు స
జ్జనులెవరైన యీ తెనుఁగు ♦ జాతిని, నేడెటకేగినారు,యే
కనుమను డాగినారు హిత♦కారులు రాయలబోలుధాత లీ
దినమున దత్తుపోయిరొకొ♦దిక్కైవరుండిరి మాౘ్ఱతుభావకుల్.

గిరి:— అడక్కతినడానికి అష్టదిక్కులున్నాయిగా!

భాను:— బానిస బంధవిముక్త భారతదేశములో

పాలవరులైన యి ♦ క్కలవరు సత్కావ్య
సారంబు చవిగొన ♦ సాగరేమి
నటీనటులైననా ♦ నాటక లక్ష్మికి
తీరుగా తిలకంబు ♦ దిద్దరేమి
నాట్యకళాపోష ♦ ణార్థమై పోటీలు
పెట్టించి కవులను ♦ పెంపరేమి
నవ్యసాహిత్య సౌధ పునాదిపుష్టి
నన్నగిలకుండ స్వార్థాత్మ ♦ సారమూడ్చి
మెత్తులేయుచునున్నయి ♦ మ్మెటికవికి
స్వాగతంబీయు తెల్గుధీ ♦ శాలురేరి!

గిరి:— కాగితాలుకూడా యీయరు.

బాల:— బ్లాకుచేయకుండా కలాలుమాత్రమిస్తిరా!

భాను:— చెవులు గళ్ళుపడుతున్నాయిగాని నాపలుకుల యాలకించేవారుకూడా లేరే!

వినబడదేల యీవివిధ ♦ విద్యలతీరిన వీనివల్కులీ
మనసునవీనయాంగ్ల కవి ♦ మాన్యుని యాటకలంపుబుట్టలో
మునిగెనొ, యచ్చమౌ తెనుఁగు ♦ ముక్కలు బొత్తుగ
రానెరావొ, యి
దినమున కావ్యసేవకయి ♦ తీరకనో చెమటోడ్చునో గదా

సూరా:— చిత్తం.

భాను:— సోదరా! నాకు ఏ మాత్రమైనా ఫలము కలుగక పోగా నానాటికీ బాధలు యధికమై పోతున్నాయి

సూర:— ఎందుచేత మహానుభావా...?...

భాను:— వ్యాపారులు అధికలాభాలతో బాగుపడిపోయి నారు. కర్షకులూ కార్మికులు కూడా హాయిగానే జీవి స్తున్నారు. అధికారులుకూడా హాయిగానే విహరిస న్నారు, మధ్యలో నాబోటివారే యరచక లాడి పోతున్నారు సోదరా! అందులో యీకవి పరిస్థితి వర్ణనాతీతము. వినేవారెవరున్నారూ, అదరించేవారెవ రున్నారు.

సూర:— మనపాలకులు గ్రహించి సదుపాయాలు కలు చేస్తారు లేండి.

భాను:— సోదరా! ప్రజామనోరంజనకరమగు రచనలను రచించేకవులను ప్రజలే పోషింపవలయును. పాలకు లేమిచేస్తారూ...?

సూరా:— చిత్తం! అరకలవేళమైనది. మాగ్రామానికి దం చేస్తే శక్తికొలదీ సత్కరిస్తాము.

భాను:— ఇక యింటికిపోయి వెంటనే వస్తాను:

సూరా:— చిత్తం! మీరువచ్చే త్రోవలోనే యిరవా దున్నతుంటాను. మీసమాచారమువూర్తిగా తెలు

కొనిన పిదప మాకు చేతనైన సాయమునుకూడచేసి తీరుతాము. గనుక తప్పక పోయిరాండి.

— ఆదరించే దాతలుంటే యెందుకురానూ (పోతూ) బొత్తుగా కవితాపోషకులు లేకపోలేదు. నూటికి యే నలుగురు ముగ్గురో కలుగుతూండబట్టే మాకవులు కడపాణాలతోనైనా జీవింపజాల గలుగుతున్నారు. (అని పాడుతూ నిష్క్రమించును)

— గిరికవిగారూ! వారు పోయారు యిక వినిపిస్తారా!

- ఎంతవరకు వినిపించానూ?

— వాడి పుస్తకాలను చూస్తే వాడిభార్యకు చికాకు యెందుకో వినిపిస్తానన్నారు.

- సరే వినిపిస్తున్నా.

— చిత్తం ఆలకిస్తున్నా!

- ప్రథమ కారణం యింటినిండా బండెడు పుస్తకాలున్నాయనిన్నీ!

— అబద్ధమేమున్నదీ, అదీ నిజమేగా! అవిలేకపోతే ఆభాగం అద్దెకైనా యిచ్చుకోవచ్చును...

- ద్వితీయ కారణం లక్ష్మీ సరస్వతులకు వైరమున్నదనిన్నీ!

— అదీనిజమేగా...?

గిరి:— ఈ రెండు కారణాదులచేత యామెకు వాటిని చూస్తేనే చికాకని మా కామమ్మక్కయ్య మనవి చేసింది.

జాల:— సరే మనవిచేసింది...

గిరి:— వాడిప్పుడు యీ దాపునవున్న సూరారెడ్డిపేటకు పోతాడు కాబట్టి యిదే సమయము నీవు పోయి బేరమాడి తుదకింత కాగితపు తునకైనా శేషమొగ్గి రాకుండా భద్రంగా మనవూరునకు పట్టుకొనివచ్చి నాకొప్పగింపజాల గలిగితివా యికచూడు నిన్నేమి చేస్తానో.

జాల:— ఏమిచేస్తారు మహాశయా!

గిరి:— వెంటనే తారాపథాని కెక్కిస్తా!

జాల:— ఎక్కిస్తే యేనుగునైన యెక్కుతాను కాలుజారి మొనుబోతులాగుపడితే కట్లు కట్టిస్తారా!

గిరి:— బమ్మిని తిమ్మినీ, తిమ్మిని బమ్మినీ చేస్తా!

జాల:— అడ్డగాడిదగామాత్రం చేయకండి.

గిరి:— అసలు నేను యిమిటేషన్ గిరి మహాకవినేగనుక యీ దెబ్బతో యింకా యింకా మహామహా కవినైపోయి నిన్నిక మహామహాసుకవి పీడితజలగనద్రుమ గ్రంథప్రచురణ కర్తలలో కలిపి పారేస్తాను.

జాల:— ఏమో! ఏమికుంభకోణం చేస్తారో!

గిరి:— ఛా! ఛా! నీవనుకొనినట్లున్నదూ చేయనుకాని చేయ మనినదానిని చేస్తావుకాదూ...?

జాల:— ఇంకా వెనుకంజ వేస్తానా—?

గిరి:— సరే! యీసారి చూస్తాగా...!

జాల:— దానికేమీ! చూడండిసార్!

గిరి:— మనవూరికి ఒకనేను పోతున్నానుగనుక నీవుకూడా క్షేమానపోయి లాభానరా!

జాల:— చిత్తం! పోయివస్తారా! గురుదేవా

గిరి:— అచ్ఛా! పోయిరారా! శిష్యకుయోధనా!

జాల:— (పోతూ) పాతపుస్తకాలున్నా! న్యూసుపేపర్లున్నా! ఖాళీపాలడబ్బాలున్నా! ఖరీదుకు తీసుకుంటానండోయ్! (అంటూ నిష్క్రమించును)

గిరి:— ఈదెబ్బతోకాని సర్వనాశన మైపోరు.

(తెరవాలును)

★

విద్యాపతి

2

భానుకవి గృహోన్ముఖుడై పరివేశిస్తూ తనలో ఏమిచేస్తామూ! ఈ యజ్ఞాతవాసకవి కలమును కూడా విక్రయించుకొనినా డంటే తప్పేమున్నదీ. కూటికి లేనప్పుడు మాకవులు జలగ సదృశ గ్రంథ పరిచరణ దోపిడీ కర్తలకు కావ్యాలనుకూడా విక్రయించు కుంటూరు. తప్పుతుందా!

ఊటకలమ్ముకూడ యిపు ♦ డూరిలోనొక్క నికమ్ము
కొంటి; యీా
వ్రాటటికానకంచు, మరు ♦ ప్రాటకు వెట్టలో
తోపదావె, నా
బోటికవీంద్రు నేవిఁకప ♦ బోవద దేలను తొామదేవి, యీా
నాటికి రాణిమార్క్యగల ♦ నాణ్యములాగుగ చెల్లనైతినే.

(అనుచూ లోనికి ప్రవేసించి శిథిలావస్థను పొందు తూన్న తన గ్రంథముల కేశి దృష్టినిసారించి యశ్రు పూరిత నయనాలతో) ఓ నాచిన్నియనుంగు పొత్తంబులారా! నాతోపాటు మీారుకూడా యజ్ఞాతవాసము చేస్తున్నారా! ఏమిచేస్తున్నారా! ఏమిచేస్తానూ,

చుట్టుకపోర కత్తులను • జూపి బెట్టుటో నూనుముట్టడించినన్
గుట్టున బైటబెట్టి తొడ • గొట్టి తెగద్రెంచి తొకమొత్తెనే
దిట్టకవీంద్రుఁడు డాతసికె • తెంచికి తేశ తపింపుచుండ, మీ
పొట్టకు బట్టకున్ ఋజెకె • భోజులు మెచ్చరె ఖండకావ్యమా

(రత్నాంబ ప్రవేశించి) నోరులేని పుస్తకాలనుచూచి యేసుస్తాడుకాని నోరులున్న పిల్లలకు కూడులేదని యేడిచిన పాపానపోలేదుకదా! ఇటువంటి వాకు పెండ్లి వేలాలేకించుకోవటు మెందులకూ—?

భాను:—అబ్బా! వీక్షించిన కొలందీ నా హృదయపంజరము తెకతెకావృశికి వికావికలై పోతున్నది. వీక్షింపజాల చదలుబట్టిపోవుటకు సిద్ధముగానున్న యీ నా కావ్య కుమారిని చూడజాలను, తల్లీ!

తననిజధర్మముగా విడచి • దాస్యపిశాచి దురాగ్రహానికీ
వణకిజోహారు లీయక సు • వర్ణ త్రివర్ణక లాయు
ధమ్ముతో
డెనిమిదిసార్లు జైలుకడ కేగెను • యేకవివాని కేసిభో
జనమిడువారు లేరె, నిను • జాలిగజూతురె పైగ
పో త్తమా!

రత్నాం:— ఈ పుస్తకాలను చించి పొయిలో పెడితేనేగాని పీడాకారము వదలిపోదు.

భాను:— ఈ పాశ్చాత్య ప్రపంచానికి మీరూ నేనూకూడా పనికిమాలిన ఘసిమోరముల వతుగా తుప్పుపట్టి పోయాము, తుప్పును దులిపే గ్రంథ ప్రచురణాల యాలు వెలిసేదాకా వోర్చుకోవలెను. నేను పడు తూన్న కష్టాలను చూస్తున్నారుగా—!

బొమ్మలపైని రతుకులు ♦ రోకలిబోలిన లాటికజ్జిలో
క్రుమ్మిన నాడునుక్ జడిసి ♦ కూలదందిక స్వేచ్ఛగోరి, వై
రమ్మున రక్తమాంసముల ♦ దాల్చితి మీకొరకట్టి జట్టి కే
కమ్మని తిండిలేదె ఘన ♦ గ్రంథమ! మీకిడు కర్తలెవ్వరే,

లేరు స్వభావ పునరుద్దీపింపజేయాలెనని విలపించే నాబోటి కవులను యాదరించేదాతలు నూటికి వొక్క రుకూడా లేరు.

తెరలో కుమారుడు:— నాన్నా! నాకు పలకా బలపాలుకొని యీయవూ...?

కూతురు:— నాకు రాటం కొని యీయవా నాన్నా...

భాను:— (జాలిగాచూచి) బిడ్డలారా! నాయీకావ్యసంతా నానికి రక్తమాంసాదుల నర్పించుటయే గాక వున్న కన్నీరంతా వొలిగించేశాను, ఇక శల్యశేషమాత్రు డనై మిగిలియున్న నేనేమీయ జాలగలుగుతాను...?

[రత్నాంబ కోపముతో దూకి]:—అరవకుండా లోనికిపోండి. కాగితానికైనా కానిలేక యెరువుదిబ్బలపై యెగురు తూన్న చిత్తుకాగితాలను యేరుకొచ్చాడు రాసుగో డానికి, పైగా పలకాబలపం రాట్నాదులనుకూడా యేరుకొని రావడానికి యెరువుదిబ్బలలో యెవరు పారేస్తారూ? మీ రిట్లా యేడవాలసిందే, ఆయనట్లా చావాలసిందే, నేను చూడలేక నూటిలో దూకాల సిందే, చాలుచాలు ఇక లోనికేగి పడుకోండి, అబ్బ తీసుకరావటం మీ రానందించడం యీజన్మకు లేదు.

భానుకవి:— (భయోత్పాతుడై) అర్జునుని యాగ్నేయా స్త్రము లాగు అబ్బా:— ఓచ్చావూ...... శివ! శివ!

కానిడబ్బైన యార్జింప ♦ లేని కవికి
పెండ్లమేలను పైపెచ్చు ♦ పిల్లలేల
ఇల్లుయేలను యీరీతి ♦ కుళ్ళుటేల
వలదు వలదమ్మ పెండ్లియే ♦ వలదుకవికి.

కవులు యిటువంటి కటికి మూఘరాండ్రను గట్టు కొని సంతోషపడలేరు. కారణంబెల్లరకూ విదితమే, కవి కావ్యాలంకార రస పోషణాదులకై యాలో చిస్తూండే భార్య ముస్తాబుకోసరం యేడుస్తూంటుంది. చేసుకొనిన పాతకంగాక పోతే సుగుణపతియూ విద్యా

వతియూ నగు భార్య చేకూరకూడదూ. ?... మహా
నీయుడు గనుక మా పోతనామాత్యునకు తగిన భార్య
చేకూరినది. ఆ భాగ్యంబందరికీ లభ్యంబగుతుందా...!

రత్నాం:— విన్నారుగా పిల్లలఘోష! ఇకనైనా కనికరం
కలుగకూడదూ? ఇంకా యెంత కాలమీవిధంగా యేడి
పించుకొని తింటారూ...?.

భాను:— ఏమిచేస్తాను నీవుకూడా వోర్చుకోవలెను. ఎన్నటి
కైనా మంచిరోజులు రాకపోవు.

రత్నాం:— ఇప్పటికిరువది వత్సరాలనుంచీ యిరువది
వేళ్ళనూ నీళ్ళు నవులుతూనే లెక్కిస్తున్నావుగాని
వొక్కవేలైనా వూడలేదూ ఒక్కవేళైనా రాలేదు.

భాను:— నాతోపాటు నీవుకూడా కవయిత్రినివైతే యెంతో
సంతోషించేదానివి.

రత్నాం:— దరిద్రంచాలకనా! ఎందుకొచ్చిన మాటలుకాని
యీవేళ తండులాలు భొత్తుగా నిండుకున్నాయి.
తెచ్చారా...?

భాను:— లేదు పోవలెను.

రత్నాం:— ఎప్పటికీ—?...

భాను:— మనపొరుగు గ్రామానికి

రత్నాం:— అచ్చటెవరున్నారూ?

భాను:— సూరారెడ్డిగారున్నారు...

రత్నాం:— వారుకూడా కవులేనా...?

భాను:— కారు రైతుసోదరుడు. మంచిభాషాభిమానులూ కూడాను.

రత్నాం:— రమ్మన్నారా!—?

భాను:— రమ్మనినారు గనుకనే పోయివస్తాను.

రత్నాం:— మీరువచ్చేదాకా మేము యేడుతూ కూర్చో వలసిన దేనా...?

భాను:— ఎక్కడా పుట్టలేదు, మరి నన్నేమిచేయమంటావూ.

రత్నాం:— త్వరగా దయచేయమంటాను.

భాను:— అమ్మకోని తినమనడానికి పోటిరా తెండి బొచ్చ లైనా లేవు

రత్నాం:— రోజుకొకటి యమ్ముకోని తింటుంటే యెందాకా వస్తవిస్వామీ (అని లోనికేగును).

భాను:— త్వరగా పోయివస్తా...

రత్నాం:— ఏమిచస్తారో! నాచావునిరచావై పోయినది.

భాను:— ఆహా! యీనాటికవుల దురవస్థలు వర్ణనాతీతము.

కట్టుగుడ్డలకునై • కడగండ్లుపడి కవి
కావ్యముల్ తెగనమ్మ • కర్మమొదలె
రజకునకీయంగ • రాగిపైసయు లేక
రచనను కవియమ్మ • రాతపట్టె
అన్నపానాదుల • కగచాట్లుపడ లేక
కవిదేబిరించెడి • కలతగలిగె
అంబష్ఠునకీయ • నరధోతియును లేక
కవికలమమ్మెడి • కలతగలిగె.

భార్య బిడ్డలతోడ పోరు • పడగ లేక
బహుదినంబులు కృషిసల్పి • వ్రాసినట్టి
భవ్యదివ్యతరాంధ్ర ప్ర • బంధ గ్రంథ
సుమములను యమ్మకొనురాత • సుకవికమరె.

భానుకవిని పోనిచ్చి జాలయ్య (ప్రవేసిస్తూ) పాత పుస్తకాలున్నా, న్యూసుపేపర్లున్నా, గోనెసంచులున్నా ఖరేదుకు తీసుకుంటానండోయ్.

రత్నాం:— అబ్బీ! ఇలారా...!

జాల:— ఒస్తున్నానమ్మా! ఒస్తున్నాను.

రత్నాం:— మాయింట్లో పుస్తకాలున్నాయి కొంటావా?

జాల:— కొనపాసికేగా వచ్చింది.

రత్నాం:— సమయానికే వొచ్చావు కాని మావారు లేరే?

జాల:— నన్ను పంపినది మనవారేగా...

రత్నాం:— కనుపించారా...

జాల:— సూరారెడ్డిగారికోసరం పోతూ మధ్యలో కానుపించారు.

జాల:— అమ్మ ఏమనినారా...?

జాల:— అనకపోతే యింతదూరమెందుకొస్తానుతల్లీ

రత్నాం:— ఎంతకమ్మమనినారూ...?

జాల:— ఒకరితో పాటు...

రత్నాం:— అంటే...

జాల:— వీశ రూపాయికాడికి బేరమాడినారు. ఇష్టమైతే తూచుకొంటాను.

రత్నాం:— సరే తూచుకొందువుగాని లోనికిరా

జాల:— చిత్తం...

(తెరపడును)



విద్యాపతి

3

(భానుకవి యెండలో ప్రవేశిస్తూ తనలో) అబ్బా యెండ హడలేస్తున్నది. కొంచమీ చెట్టుకింద కూర్చొని సేద తీర్చుకుంటాను. (అంటూ పరికించి) అడిగో సూరారెడ్డి దుక్కిని దున్నుతూన్నాడు.

మెట్టను దున్నుచుండె పడి ♦ మేదిని బట్టి కృషీవలుండు, యీ
దిట్టకవీంద్రు డుర్వి కలుషం ♦ దీయుచు వాఙ్మయపు జీవిగడ్డనే
డెట్టె పొదున్నినాడు మఱి ♦ యెన్నడు పండునో
యెందునో కదా
ఘట్టిగ కొల్వ లేము కవి ♦ కర్షకజీవుల ఫాలరేఖలన్.

విశ్రాంతి కొరకే కామాలెను ఆ రైతుసోదరుడు కూడా యీ చెట్టునీడకె రావలయునని యత్నిస్తున్నాడు.

అతనిని జూచి యుర్కుడి వుఁడ శ్రమకణమ్ముల జిల్కుపై
నితనిని జూచి జాలిపడు ♦ యింద్రుడు చంద్రుడు
సాంద్రుడేరి, నా
బ్రతుకిక భారమాయె కవి ♦ భానులస్థానము కాలిపోయె, యి
య్యతుకులమారి బొంతకడ ♦ కగ్నియుకూడ
నంచేర దాయెగా.

సూరాశాస్త్రి (ప్రవేశించి) నమస్తే కవీజీ!

భాను... సూరాశాస్త్రీ!

సిరులును సంపదదాకులును ♦ శీలము శౌర్యము
చిత్రశాంతియున్
తరుగని పాడిపంటలును ♦ సంసిగ ఎద్దులు కోడెమాడలున్
స్థిరముగ గల్గి స్వేచ్ఛగ ♦ ప్రసిద్ధిని గాంతువు గాక ముందికన్
కరువులు రావు తేకువులు ♦ కర్షక లేకపశాంకమిత్తుచోన్.

సూరా:— తమ యాశీర్వాద బలమున ధన్యుడనై పోయాను

భాను:— చాలా కష్టించి వోచ్చావు. కాస్త కూర్చున్న తరువాత
నా సమాచారమును తెలియజేస్తు కూర్చోతంత్రీ!

సూరా:— కష్టపడకపోతే గ్రాస మెలాకలుగుతుంది బాబూ!

భాను:— ఔను! 'కృషీమూలమిదంధాన్యం' అనినారు గనుక
కృషిని చేయాలసిందే కాని అంతా మనకే దక్కనిస్తారా
సోదరా!

ఉ. చెమటనుదీసి కష్టపడి ♦ సేద్యముచేయ విశేషధాన్యమున్
తమకును దక్కదోయి యొక ♦ దమ్మిడియేనియు
నిల్వదోయి మా
శ్రమయును యట్టిదే రచన ♦ సారముగల్గిన విత్తనానికై
క్రిములలాగు చుట్టెదరు ♦ కీచకులెందరో నోరుగొట్టగాన్.

సూరా:— నిజమేబాబూ! పొల్లుకూడా పొరపాటులేదు.

భాను:— కవియైన వాడు చెప్పాలసొస్తే నిజమునే చెప్పాలెను కవుల దృష్టులలోనూ మానుల దృష్టులలోనూ మలిన ముండదు. కాని రైతన్నా మరో విషయమునుకూడా వివరిస్తున్నాను. మరివిను

వి త్తనమేసినావు కసు ♦ వీలుగ సస్యము పెంచినావు, బల్
సత్తువ బెట్టి యాకలము ♦ నారముసింపి యనేకపాత్రముల్
యెత్తుగ పెంచినాను ఫల ♦ మ్మిటిదోయి కృషీవలుండ, యే
తొత్తుకు కూళ్లొయిమ్మరివి ♦ దోచుకపోదు రదేమిగ త్రరో!

ఈనాటి కుబేరులు కలవరులనూ హాలవరులనూ
కడుపునిండా కూడును కుడువనిస్తారా బాబూ!

సూరా:— మా ధన ధాన్యాగారాదులనే గాక మీలాంటి కవీంద్రుల ధాన్యాగారాన్నికూడా దోచుకోని తింటారా బాబూ!

భాను:— కష్టం కవిదీ ఫలం పల్లిమర్నది. ఇంకా యీనాడు అన్నివిధాలా దోచుకొని తినే బంతిపోటు దొంగలున్నారు గనుకనే నుడువుతున్నాను. సహజంగా కవి దరిద్రుడై వుంటాడు గనుక నొక్కొక్కప్పుడు పల్లి మర్న యిడిచే కలాలకాగితాలకే లోబడిపోతాడు.

సూర:— మేము పండిస్తే సమస్తమైనవారూ భుజిస్తారు.

మరి మీరు పండించేదానిని కూడా భుజింపజాల గలుగుతారా మహాత్మా!

భాను:— రైతన్నా దేశానికి మీధాన్యం ఎంత అవసరమో కవితాధాన్యం కూడా యంతటి ముఖ్యావసరమే కాని మీధాన్యం తినకపోతే చచ్చిపోతారు మాధాన్యం తినకపోతె చచ్చినవారిలో జమైపోతారు. అంతే వ్యత్యాసం సోదరా!

సూరా:— అక్షరమునకో ఒక్క ముక్క రానివాడను బాబూ! ఈ చాకిరీచాలని పొలముపని నాగుచేస్తూ యెల్లకాలం జీవింపలేను గనుక నన్ను మీ వెంటరానీయండి తరిస్తాను.

భాను:— రైతునకు కూడా విజ్ఞానధనం బహ్వావసరమని గుర్తింపజాల గలిగినందులకు చాలా సంతోషిస్తున్నాను కాని కోటివిద్యలూ కూటికొరకేనను నట్లు సత్యవృత్తిని పరిత్యజించుట మహాయనర్థదాయకము. సావకాశము దొరికినప్పుడు మాత్రమే విద్యాభ్యాసమున కొడిగట్టుకోవలయును. మరియు మీకున్న విలువను గుర్తింపజాలక యిటులనుచుంటివిగాని సోదరా!

చెట్టునకు తల్లి వేరెంత పట్టుయగునో
యట్టులీ ప్రపంచాధార * చెట్టునెటులో

పట్టుకొనినాడు మీా రైతు • పాటువెల్ల
తెలిసికొన్నైన వేసుక్న్నా • తెలుగురైత,

సూరా:— నిజమునా బావా !

భాను:— పొల్లుకూడా పొరపాటు లేదు.

ఇనుము లేకుండ కత్తులుంబు • తిరుగ లేదు
మనకు వెన్నెముక లేక • మనగ లేము
అటులె మీా రైతు లే లేక • యెటులజగతి
బ్రతుకనేర్చును పూర్ణాభ్ర • బాంధవులన !

సూరా:— స్వరాజ్యము మనకు లేక యీనాడు పెద్దరైతులంతా జప్తీలకు చేసుకొనుచున్నారు. ఇంకా మా గ్రహచారమే చాలలేదు.

భాను:— పాతిలో మనకు కొంత నేమున్నదీ, పైగా మనది స్వతంత్రజీవనము. పత్రాజీవనము కూడా యుద్ఘాటింప వచ్చును. మనమున్న స్వాంతన మాకెవ్వరికీ లేమా ఒరులకు పెట్టగలము మనము వేళకుతినగలము కూడాను. గనుక మనకు మనమే సాటి మనకెవరూ సాటి రాలేరూ రాజాలరు......అట్టిచో మనమేల వారిని యనుసరింపవలెను. ఏనాడు కర్షకలోకం బాగుపడుతుందో ఆనాడే క్షీణించిపోతూన్న గ్రామాదులు కూడా ఘనీభవిస్తాయి. ఏనాడు కవితాలోకం బాగు

పడుతుందో [illegible] నాటకమైన సంసారనృత్యము కూడా
శాఖోపశాఖలలో విస్తరిల్లుతోంది. గనుక మన కర్త
వ్యాలను మనము నిర్వర్తించి నిగ్రహించుకోలేకపోతే
యింకా యజ్ఞో[illegible] [illegible]పోతాము పోదరా!

కాలమునకు దున్న[illegible] [illegible]టలు యెట్టులసింహ
సయ్యా, నే
కలమునకు [illegible] [illegible] మోసి యీ
కలకాలా[illegible] [illegible] కంటకము [illegible]యకే
కలుగునె [illegible] [illegible] సుసిద్ధ్యైకకర్త్రులిట్టివే...

సూరా:— మీరు చెప్పినది నిజమేగాని యీ జీవులకు సుఖ
మన్నదాయని నా సందేహము.

భాను:— మనకింతకన్న [illegible] సుఖములేదు. పోయే
సుఖమూ లేదు. కష్టసుఖాలు రెండూ తూనికప్రకార
ముంటాయి. కాని [illegible] [illegible] మానవ్యం
బతి ఘోరము ఘోరాతిఘోరముగానుండు ఎలా
గంటావా! సింహావలోకనం చేస్తున్నాను గనుక
విను పంట

పండిన పండుకన్న ఘన * పంతుల సాయము కొంత
యుంటచే
తిండికి కొంతమాత్రముగ * తిప్పలు జెందుదురయ్య
మీరు, ఈ

దండి కవీంద్రుడు కావ్యకృషి • దండుగ మారిదియైన దెట్లు, మా
తిండికి యుప్పువైన యిడు • తిమ్మరుసేనియు లేదు
గాధరణ.

ఈ చాలునకు గాకపోతే, వొచ్చేచాలునకైనా కృషి ఫలిస్తుందికదాయని మీకెవరైనా రుణమిస్తారు, అడిగితే కరుస్తారుకాని మాకెవ్వరిస్తారూ? పండిత దేవరాయలుగారితో చెప్పి యిప్పించుటకు తిరిగి తిమ్మరుసూ పుట్టలేదూ, రాయలూ పుట్టలేదు. పైగా దేవునకు రుచించే కవనము రచించుటకు యీనాడు యే కోశమునా నోచుకోలేదు...

సూరా:— ఎందుచేతా!

భాను:— ప్రపంచములో వుండుటచేత...

సూరా:— పోనియ్యి ప్రపంచానికి పనికివచ్చే రచనలనే ఘటయింప చేయలేకపోయినారా.

భాను:— ఆవిధముగా రచింపజాల గలుగబట్టియే అడుగున బడియున్నాను.

సూరా:— కారణమూ...?

భాను:— ఏదోయొక యుద్యమానిని లేవదీసేపార్టీకి సంబంధించిన రచనలను ఘటియింపజాలని కారణమున...

సూరా:— మీ సమాచారమంతా నాకిప్పటికి బోధపడినది. కవిజీ! పోదాంపద నాసొంతడబ్బుతో మీ గ్రంథాలను ముద్రింపించి లోకానికి ఋణము తీర్చుకుంటాను. మీవలన నేనుకూడా మానవుడ ననిపించుకుంటాను సరేనా...

భాను:— సంతోషమూ!

సూరా:— గ్రంథాలను తీసుకొని ముద్రణాలయానికి పోదాం పదండి.

భాను:— మీవలన ధన్యుడనైపోయాను...రాండి.

(తెరవాలును)

విద్యాపతి

4

[గిరికవి తన గృహములో యేకాంతముగా కూర్చొని సిగరెట్టును వెలిగిస్తూ] ఇదికలియుగం-అంటే కంత్రీయుగంబని నుడువవచ్చును. ఈ కలగలవుల పులగపు యతుకు గతుకుల మహామెతక ముతక దగాయుగములో సధర్ముడనై సంచరింపలేను. కనుకనే యేయుండకా గొడుగును పడుతూ సంచరిస్తూన్నాను, ఈనాడు చీకటివ్యాపారమును చేయుటకు కూడా యనేక ప్రతిబంధములు పాలకులు కలుగజేసియున్నారుగనుక కేవలం టోపీవ్యాపార వ్యవహారములకు జోహారుమనాల్సొచ్చింది-అడిగో జాలయ్యగారు. రాకెట్టుబాంబులాగు రానే వొస్తున్నాడు. ఇక యాటాంబోంబులాగు యెదురుచూస్తా...

జాల:— (ప్రవేశించి) ఛందోవ్యాకరణ రిక్త కుంభకర్ణ స్వర్ణవర్ణ మహాకవిగారికి జోహార్లు (అని మూటదింపును)

గిరి:— ఓరి చిన్నమ్మ చిన్నకొడకా! లంకాదహనమయినాకవచ్చిన ఘయిరింజనులాగా వొచ్చావా! ఇంకా రాలేదేమాయని లొకారిస్తున్నాను...

జాల:— రాకపోతే రంజీసు, ఒస్తే గుంజీసు, పలుకరిస్తే వచ్చీసు పలుకరించకపోతే పిస్నీసు, పనైయితే యాశీస్సు పనిగాకపోతే పోలీసు...

— ఇదంతా హుష్కా

— తొందరగావస్తే తన్నా, రాకపోతే బున్నా

— సీపసంతా ఋస్సులతోటీ, కిస్సులతోటీ, ఛస్సులతోటీ, ఫస్సులతోటీ ఘుమాయిగా వెలుగుతూన్నట్లున్నదే! ఇంతకూ పోయినపని యస్సైనదా...!

— గాకపోతే యీ ముఖానికి యింతవోజస్సుకూడానా. వోయస్సుగా నైనది...

— ప్రొఫెసర్ జాలయ్యగారు తలచుకుంటే యేపని గాక పోతుంది. ఏదీ ఇంతకూ తెచ్చావా...?

— చూస్తూనే తెచ్చావాయని ప్రశ్నిస్తావేమోయ్ గురువా!

— శేషము లేకుండా తెచ్చావా...?

— చూసుకోండి బాబూ! బట్టవిప్పి చూసుకోండి. ఆద్యంతానికి కుంకుమపొట్లాలకని దాచుకొనిన కాగితాలతో సహా నీయబ్బసొమ్మా, నాయబ్బసొమ్మా పోయినట్లు పోట్లాడి మరీ తెచ్చాను. చూడండి మాయలేకమాడు బొచ్చుకూడా వూడిపోయింది.

— అచ్ఛా మెచ్చానోయ్ జాలయ్యా (అని బట్టవిప్పి చూసుకొనుచుండును.)

— ఆమాటకొస్తే యుంటావో యనవోయని నాలోనేను

చచ్చానురా గురురాయా! ఇక మీయిష్టం ఏమి చేస్తారో చేయండి.

గిరి:— ముందునిన్ను టోపీదాసునిగా చేసుకోగలిగితేనేగాని మనకోరికలు కొనసాగవోయ్!

జాల:— ఈ కురుయోధనుడా, యీ కురువీరుడు మీ యిష్టము వచ్చినట్లు మారగలడు. సందేహము లేదు.

గిరి:— ఎప్పుడోనా యిప్పుడే మారుస్తాను.

జాల:— నిక్షేపముగా మార్చుకోండి.

గిరి:— ఇదిగో టోపీ! దీనిని నీకోసరమే దాచిపుంచానోయ్ నిక్షేపరాయుడా!

జాల:— ఈటోపీయెందుకూ...?

గిరి:— శుభమస్తంటూ నీకు పెట్టటానికే కాబట్టి అకంపు యింపు హీనపనాది తలపాగాను దూరముగా విసరి పారేసి పెట్టించుకో.

జాల:— ఇన్నితిప్పలు వద్దదీ మీచేత టోపీని పెట్టించుకో డానికేగా, పెట్టండి.

గిరి:—నాచేత టోపీని పెట్టించుకోబోయే ముందు వొక యుపన్యాసము నామూలాగ్రముగా విని విలీనుడవు కావాలసుంటుంది.

జాల:— ఎందుకువిననూ చెవులారా వింటాను.

గిరి:— ఇదిగో ఏమనేవుంటారూ...?

జాల:— టోపీయని యంటారు...

గిరి:— వెరీగుడ్! ఇకవిను, దీనినే మరికొందరు మకుట మంటారు. ఇంకా కొందరు కిరీటమంటారు కూడాను.

జాల:— ఔను,

గిరి:— కాబట్టి టోపీలన్నా! మకుటాలన్నా! కిరీటాలన్నా ఒకే వర్గజాతికి చెందినవంటే ఒప్పుకుంటావా...?

జాల:— ఒప్పుకోకపోతే తప్పుకాదూ...!

గిరి:— రాజులూ, మహారాజులూ, రాజాధిరాజులూ, రాణులూ, మహారాణులూ, చక్రవర్తులూ, మహాచక్రవర్తులూ, దేవుళ్లూ, దేవతలూ, నాయకులు మహానాయకులూ వినాయకులూకూడా కిరీటాలను పెట్టించుకొని...

జాల:— అంటే టోపీలను పెట్టించుకొని

గిరి:— ఔను టోపీలను పెట్టించుకొని పాలిస్తుంటారు.

జాల:— పిల్లలకా,?

గిరి:— కాదు.

జాల:— తల్లులకా?

గిరి:— కాదు కాదు.

జాల:— కాఫీహోటళ్ళకా...?...

గిరి:— అబ్బా! కాదు లేవోయ్...

జాల:— మరింకెవరికీ...?...

గిరి:— మరిచెబుతున్నాను విను. అంత వేగిరపడతా వెందుకూ.

జాల:—సరే చెప్పండి.

గిరి:—ప్రజలను పరిపాలిస్తుంటారు...!

జాల:— అంటే...?

గిరి:— అన్నివిధాలా కాపాడతారు...

జాల:— అర్థమయినది, ఇక తాత్పర్యంకూడా యుగ్గడింపండి.

గిరి:— ఎవరిచేత పెట్టించుకుంటారు. "అని నీవు నన్ను ప్రశ్నింపవచ్చును.

జాల:— ఔను నేనుగాకపోయినా నా మదిమనుమడైనా ప్రశ్నింపవచ్చును, సమాధానము తయారుగా వుంచుకోవటం మంచిదేగా...

గిరి:— అంటే మనచేతనే.

జాల:— మనమంటే..?.

గిరి:— సమస్త ప్రజానీకంచేత పెట్టించుకుంటారు. అంటే వోటు పూర్వకముగా పెట్టించుకుంటారు. తిరిగి అవసరమొస్తే మనలను పెడతారుకూడాను.

జాల,— అందుకూ యిందుకూ చాలినవారన్నమాట.

గిరి:— ఐతే టోపీలలో విభేదాలు లేకపోలేదు వున్నవి.

జాల:— ఎందుకుండవూ...?.

గిరి:— కొన్ని యెఱ్ఱటోపీలూ, మరికొన్ని నల్లటోపీలూ ఇంకా కొన్ని కాయరంగుటోపీలూ, తెల్లటోపీలూ, కుచ్చుటోపీలూ, బుట్టటోపీలూ, లొట్టటోపీలూ, స్వదేశిటోపీలూ, విదేశటోపీలూ లెక్కలేనన్ని టోపీలు, ఎక్కడతలిస్తే అక్కడ ఏదేశములో సంచరిస్తే ఆ దేశములో యేవూరిలో వెతకితే యావూరిలో యే వీధిలో చూచితే యావీధిలో యే గృహములోపడితే ఆ గృహములో యావిర్భూతమై యినాను పోటాపోటీగా, హోరాహోరీగా తమతమ సిద్ధాంతరాద్ధాంతాలను లేవదీయుచూ కొట్లాటకు సిద్ధమాతున్నాయి.

జాల:— టోపీలలో అంతమహాత్మ్య మున్నదన్నమాట.

గిరి:— అంతకన్నా మించిన టోపీని నీకు పెట్టబోతున్నా

జాల:— అంటే కానరాని టోపీనా?

గిరి:— కాదు,

జాల:— మరువరాని టోపీనా?

గిరి:— మరువరాని టోపీనే నీకు పెడుతున్నాను. ఇటువంటి టోపీని పెడితేనే పాలిస్తావు.

జాల:— ఎవరినీ?

గిరి:— కవులను

జాల:— ఎట్లా పాలిస్తాను.

గిరి:— పబ్లిషరులై పాలిస్తావు

జాల:— అర్థమైనది టోపీలను ప్రజలచే పెట్టించుకొనే వారంతా భూమిని పాలిస్తుంటే కవులంతా ఈ రకమైన టోపీలను పెట్టించుకొని పబ్లిషర్సు కవిత్వాన్ని పాలిస్తుంటారన్నమాట ... అంతేకదూ...?...

గిరి:— ఔను అంతే

జాల:— పెట్టండిబాబూ పెట్టండి.

గిరి:— లాఠీదెబ్బలు తినకుండా సునాయాసముగా లభిస్తున్నది, అదృష్టవంతుడవేనోయీ.

జాల:— మీదయవలన అదృష్టవంతుడనే కాబోతున్నాను.

గిరి:— ఇదిగో పెడుతున్నా కళ్ళుమూసుకో

జాల:— నెత్తిన పెట్టండి

గిరి:— నెత్తినపెట్టక మరెక్కడ పెడతానూ (అని పెట్టును.

జాల:— ధన్యోస్మి! ధన్యోస్మి!

గిరి:— తతిమ్మాటోపీలు పోటీలకొస్తాయేమో జాగ్రత్త సుమా?

జాల:— చిత్తం.

గిరి:— (కొట్టి కృష్ణునికి బోధిస్తూ ఉంటా ప్రాప్తిమైనది. ఇక కర్తవ్యాలను గురించి ఆలోచిస్తాను.

జాలి:— చిత్తం...

గిరి:— కవులకు కలాభిలాష్! కాంతాభిలాష్! కాస్తోకూస్తో వేదాంతం కూడా బోధించాయని పట్టిన్న గ్రంథాలను వ్రాసి బాధించారని బోధించాను.

జాలి:— ఔను బోధించారు.

గిరి:— గనుక పెద్ద పట్టినవాన్ని. నేను కవిని గనుక మరి నాకేమిస్తావ్..?

జాలి:— శ్లోకాలుగా నాకు మిగిలింది.

గిరి:— గనుక నా ఖ్యాతిగాను అన్ని కావాలనంటే, పెద్ద పల్లిపరువు కావాలనుకుంటే, కవినాథులను పాలీయాలనుకుంటే ఆ మొత్తం ఇల్లును పదివేలకు తనఖా పెట్టేసెయ్.

జాలి:— ఎవరికీ...?

గిరి:— మన శ్రేష్ఠపతాకానికి

జాలి:— చిత్తం.

గిరి:— అందులో నాకు వేయినూట పదహార్లను చదివించి ఇక మచ్చు వేయించుకో కొన్ని లక్షల రూపాయలొస్తవి.

జాలి:— నిజంగానా...?

గిరి:— సందేహమా: తోటిపుస్తకాల వ్యాపారస్తులంతా లక్షలకు లక్షలు గణిస్తున్నారు. నీకుమాత్రం తెలియదా

జాల:— చిత్తం! ఆపనిచేసి పారేద్దాం తాము శేషావతారమును పిలిపించండి.

గిరి:— సరే తయారుగావుండు. కబురుచేస్తాను.

జాల:— చిత్తం

(తెరవాలును)



విద్యాపతి

౯

(భానుగారి గ్రంథాలయానికి సూరారెడ్డితో కలసి ప్రవేశించును, చినక పుస్తకాలు నాశనమైన మోగాలపోయి)

భాను:— నా పుస్తకాలన్నీ ఏవీ...?

సూర:— ఆ సమాచారము మాకే తెలియాలెను.

భాను:— సిద్ధముగానున్నదే...!

విశ్వశ్రేయస్సుకై విరచించినటువంటి
నవరస భరితమా • నవలయేది?
సంఘ దురాచార • సంహార కారిణీ
నాటికా శ్రేష్ఠమౌ • నాదమేది
సత్యాగ్రహమ్ములను • స్వాగతించాలన
గేయాల మురిపెంపు కేక లేవి...?...
కాలానుగుణముగా వ్రాసినటువంటి
ఖండకావ్యముల • గంతు లేవి,

మానసోల్లాస హిమమన్న • గానమిచ్చి
సేకరించిన శతకాది • శ్రేణులేవి
బాల్యకాలమునుంచి నే • వ్రాసియున్న
కావ్యకుసుమాల సుశరీర • కాంతులేవి.

సూరా:— అడంగులేమైన బాబారేమో అడుగుదాము
గాభరా పడవాకండి...

భాను:— ఏదో ఆరిష్టకం దాపురించింది. లేకపోతే యెం
దుకు కనుపించవూ...?

వసియించుటకు దివ్య ♦ భవనంబు లేదని
అలిగి యెచ్చటికేని ♦ యరగినారొ
ప్రచురింపలేకుయా ♦ భానుండుయుని మహో
కసిబూని గంగలో ♦ కలసినారొ
విహరించుటకు విద్య ♦ క్షేత్రములు లేక త
ద్భజానికో చెప్ప ♦ పోయినారొ
తనియించుటకు తగు ♦ పాత్ర లే లేరని
దానకర్ణుని సేవ ♦ తరలినారొ.

పొరుగు కావ్యాలతో నేను ♦ పోరలేక
పోతనామాత్యునికో చెప్ప ♦ పోయినారొ
కన్నతండ్రిని సహితంబు ♦ కడకువీడి
తస్కరుల బీరువాలలో ♦ దాగినారొ.

సూరా:— కొంచెం నిదానిస్తే అంతా తేలిపోతుంది.

భాను:— కనపడకుండాపోవడానికి నల్లపూసలా...

చ॥ [illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
చివరకు తన్నుచించి [illegible]
[illegible]

సూరా:— [illegible] రొమ్ము కంత
రొష్టునపడతాడూ [illegible] పోయినదేమో
అమ్మగారు వచ్చాక సమాచారము తెలుపకపోతుందా

భాను:— మీరుకూడా కష్టపడితే నా బాధనంతటి గ్రహింప
జాలగలిగేవారే. చెప్పు [illegible] నాకు నోరు
రాకున్నది...ఒక నేళ

అలజమీందారున ♦ కంకిత మిచ్చన్న
కారణంబున యేట ♦ కలపినాడో
కవితామృతమారిచి ♦ కాజేయు రావణా
బ్రహ్మలు కవిచూచి ♦ బట్టినారా
మరియొక మతపిచ్చి ♦ మారీచు డైమన
మునినార గొనిపోయి ♦ మార్చినారా
కనువుకక్కుర్తి కై ♦ కాజేసిసుకవులు
బేరగాండ్రకు యీయ ♦ జేరినారా

ఆంధ్ర భాషాభివృద్ధిని ♦ బహుళగ్రంథోక్తి
పారగు భాషాంతరాంగ ♦ పొగడుచున్న
జారచోరులు కలిబూని ♦ చంపినారొ
యేమి చేసిరొ నేనేమి ♦ చెప్పజాలనదు.

సూరా:— అదిగో అమ్మగారు వచ్చేవచ్చారు! అడిగి తెలిసి
కోండి

రత్నాం:— (సీటికలకు సమాధించి) అవాచకముగా యింటికి
వచ్చి రాకముమునుపే యీ యేదుపులూ పెడబొబ్బలూ
యెందుకూ క్షంగా, బతికిపోయాననిపోనా...?.

భాను:— అందుకు కాదు

రత్నాం:— మరింకెందుకూ ?

భాను:— పుస్తకాలు కానుపించసందుకు

రత్నాం:— అమ్మకున్నాక యెలా కానుపిస్తాయీ...?

భాను:— హరి! హరీ! అమ్మకున్నావా...?

రత్నాం:— ఔను అమ్మమన్నారు గనుకనే అమ్మినాను.

భాను:— నేను స్వయముగా అమ్మి వేయమనినాను టే

రత్నాం:— బేరగానిని పంపించినారుగా...?

భాను:— ఓసి జడేలదయ్యమా, ఈ వొచ్చే బేరగాండ్రింద
రినీ నేనే పంపుతున్నానన్నమాట.

రత్నాం:— ఏమో [illegible] తెలియదు, [illegible] చెప్పినాసి [illegible].

సూరా:— ఎంత కష్టమొచ్చిందమ్మా!

రత్నాం:— వీళ్ళ [illegible]

సూరా:— శివ! శివ!

భాను:— నా ప్రాణము [illegible] పుత్రిక [illegible] మూర్ఖురాలా!

పండుటాకులన్ని [illegible] ♦ [illegible] మడియకల్పనా
గ్రంథము [illegible] ♦ [illegible] మూర్ఖ
లాగు ఱుం
కెంపురు నీవు జాబిల్లి ♦ కెంపులు కావ్యకుసుమాలు
లేని కొం
పెందుకు, నా ముజీవితము ♦ [illegible] తప్పుమురక్కసీ
యికన్.
నీ ముఖమును చూడరాదు ♦ పాపిష్ఠీ పాపిష్ఠురాలా!

సూరా:— శాంతి వహించండి మహానుభావా,

రత్నాం:— నావల్ల దోషముంటే భయం. లేకపోతే నాకేమి భయం.

భాను:— నీవల్ల దోషమే లేదా! పాపిష్ఠురాలా ఎక్కడనో గొడ్డుపోతురాలవై జన్మించావు. దానవు నాపాలట పడ్డావు.

పెంచితి వేదసారముని ♦ స్నేహసుధతో గాలివచ్చిపోసి నే
పెంచితి రక్తముగా విడిచి ♦ వేయి ధరిత్రుల కావ్యకన్యలన్
పెంచి రహంతలోన జరి ♦ కేళికాటల నోసి రక్కసీ!
యెంచన లాభమేమిటి ? ♦ వెళ్ళిపో కేని యశ్శోభ
తీరు నే.

రత్నాం:— నేను పత్రి మాట వింటూన్న చరలకోర్చు కోసి పత్రికాప్రకటనల యాదుకోజాల గలుగు తున్నాను. మరియొక్క త్రైతే యేనాడో మంట పెట్టి మరిపోయేది.

భాను:— ఇప్పుడు పెట్టితివిగా

సూరా:— చాలు లేవమ్మా ... సంబరం! ఇంకా సిగ్గు లేకుండా మాట్లాడుతున్నావా! చూడు ఈయనగారి శ్లోభను చూస్తే నాకే కనుపు తెలుసుకోసిపోతున్నది

భాను:— మూర్ఖురాలకేమి తెలుస్తుంది.

సూరా:— రఘాలిస్తే మన పుస్తకాలు మనకు దొరుకుతాయి దిగులు పడవాకండి బాబా!

భాను:— చేయిజారిపోయాక మరలదొరుకుతాయా సోదరా!

పెరిగియు పెద్దవైమనము ♦ వేదప్రపంచము నందె గాక యు
య్యూరుగు పొరుంగు దీప్తులకు ♦ హీనత బాప క్రమేపి సాగపై
తరమున కైనయుంచు సర ♦ హావడు చుంటిని, నేటిదాక, యు
క్కరిణిని మాయమైచనును ♦ కావ్యసుమాలసి
యెంచన్నైతినే.

సూరా:— పాశ్చాత్యశాస్త్ర వారు కాజేయరనియే నా యభిప్రాయము.

భాను:— ఋణము తీరిపోయినాక యెవరు కాజేస్తేనేమి?

సూరా:— ఆరాతీస్తే వొరికే వచ్చును బాబూ!

భాను;— గ్రీష్మరాజములారా నాకు దూరమైపోయారా!

నాదుపరిశాంతిమానసపు • నానసుమించిన కావ్యలక్ష్మి, వే
దాంతుల జాతినామృతపు • పానరసోంచితిగాని మోనవే
షాముల తోచరించు కలు • పాంథుల జేరివరించునంచునే
నాదిని యెంచనైతి హృద • యాంతరచింతకు తాళనైతినే.

మరువజాలను

చారుపరిఫుల్లమానసవి • శాలవనానచరించుకావ్యముల్
కూరిమరాగమాధుముల • కుచ్ఛిపదాల సమీపమందు, నా
ధారణా లేకయే గతిబ • దాబదలై కృసియించుచుండెనో
సారము సౌమ్యముఁ విడచి • నారెకు నారెకు నన్ను
తల్చుచుఁ.

ఏమైపోయినారో! యెంత ఘోషించి పోతున్నా రాగదా!

తరుణకథావతారిణి యు • దారిణి, భావ పరిమళాకళా
భరణి; మదీయ కావ్యనవ • వాణి, చికాకయి యెంత
ప్రుక్కెనో

కరకు కసాయి మాయకవిం తైరకేగతి రాబోర్చియార్చనో
యెరుగను దిక్కులేనికవిం యేడ్చినలాభమేటుంచు ధాత్రిలోన

నూరా:— భర్తను యెంతకష్టపెట్టినావమ్మా! అచ్చు వేయించుకోడానికి నాలుగువేల రూపాయలను వసూలుచేసి యిచ్చాను. ఆడబ్బుతో అచ్చువేయించుకొంటే మీదరిద్రమే తీరిపోయేదికదా! ఎంతోకీర్తి ఆచంద్రార్కమూ నిలిచిపోయేదికూడా!

రత్నాం:— జరిగినదానికేమిచేస్తాను...?

నూరా!— బ్రాహ్మణవంశములో జన్మించి ఒక మహాకవికి భార్యవై యింతికాలంనుంచీ వివేకజ్ఞానమును ఆర్జించుకోలేక పోయినావంటే యెంతో చింతిగానున్నది...

భాను:— నూరారెడ్డీ! వ్యర్థంగా యీయర్థమంతా నాకెందుకూ మరియొక విధముగా దేశోపయోగార్థమై వినియోగపరచుకో ఇదిగో పుచ్చుకో.

నూరా:— ఇచ్చినది మరల పుచ్చుకోవడం మా ఆచారం కాదు. ఐనా ప్రయత్నంచేసి చూస్తాం అంతిగా దొరకకపోతే అప్పుడే తీసుకుంటాను. మీరు మాత్రం జాగ్రత్తగా వుండడి మరలవస్తాను (అని నిష్క్రమించును.)

(తెరవాలును)



విద్యాపతి

6

([illegible])

భారతదేశ ప్రజలకు రూపాయలు ముడితే నాకు వేయిన్నూటపదహార్లు ముట్టినాయి. ఇక వారంటుపోతే నా కేమి భయంగా ప్రాంతీయ ప్రభుత్వానా కాదు పీఎం తప్పితే టోపీ దురంధర మహాచక్రవర్తినైనా కాను, అదిగో జాలే వస్తున్నాడు రామబాణములా క...

జాలి:— నమస్తే కవిజీ.

గిరి:— నమస్తే! ఏమింత యాలస్యముగా చేరుకున్నావేమోయ్ సెక్రటరీ!

జాలి:— ఆలస్యానికి హేతువు తెలిపే సంగతేమ వినిపిస్తాను వినండి,

గిరి:— సరే వినిపించు

జాలి:— మీరు పెట్టిన టోపీలో యెంతమహత్తున్నదో కాని ప్రజలంతా గుంపులు గుంపులుగా కూడి చెప్పుకోవటం మొదలుపెట్టినారు.

గిరి:— ఏమని చెప్పుకొంటున్నారోయ్!

జాలి:— నీలగిరీశుని టోపీని పెట్టించుకొని పెద్ద పల్లీపర్తె సోమనాథశర్మ, పాలిస్తున్నాడనియూ అంటే కవులను పాలిస్తున్నాడనియూ, చిన్నమొన్నటిదాక చిత్తు కాగితాలమ్ముకొనిన జాలయ్య యిల్లును తనఖాల

మీఁద తనఖాతు పెట్టి తమాషాగా మారిపోయినాఁడ నియూ వూరువుట్టూగుతూ వుడికిపోతున్నది...

గిరి:— సరే అందులో విశేషమేమున్నదీ! సంతోష స్వాంతులై చెప్పుకొంటున్నారు....

బాల:— మధ్యలో సూరారెడ్డీ! భీమారెడ్డిగారలు యెదురు వడ్డారు, భాషాభిమానులుగనుక వారిని చూసేసరికి నాకు యెక్కడలేని హుషారు వుప్పొంగి కవులను గురించీ, కవిత్వమునుగురించీ, పబ్లిషరులనుగురించీ, పత్రికలను గురించీ ప్రపంచ పరిస్థితులను గురించీ యమోఘమయిన యుపన్యాసమును ఆకాసము ఆవలించినట్లూ భూకంపంగలిగినట్లూ, చిచ్చుల పర్వతాలు చిట్టినట్లూ, శివతాండవంచేస్తూ దులిపి పారేశాను. ఆదెబ్బకు హడలెత్తి సూరారెడ్డి వగైరాలు జేయ్‌హింద్! జైహిందని చంకలు యెగరేసినారు.

గిరి:— శభాష్! తరువాత

బాల:— నిన్నమొన్నటివాఁక చిత్తుకాగితాల వ్యాపారమును చేసినవోనాజాలయ్యశ్రేష్టీ! ఎంతవాడవైనావోయి పరమేష్టీయని భూషిస్తూ, పెదిమలిఱుస్తూ నాకేసిచూస్తూ చూస్తూ! నడుమనడుమ నమస్కారాలు చేస్తూచేస్తూ నడుస్తూ నడుస్తూండగా నేను మీరు పెట్టినటోపీని గురించి తలుస్తూ తలుస్తూ! దయ చేశాను...

గిరి:— ఇదంతా నేను పెట్టినటోపీ మహాత్మ్యమేనంటావా!

జాల:— ముమ్మాటికీ ఒప్పుకుంటాను. మహాకతధా ముం కొంత వేయిన్నూటపదార్లు ఇచ్చుకుంటా కూడాను. నేను చలిచ్చుకోకపోతే మరెవ్వరిచ్చుకుంటారూ

గిరి:— గురుక దక్షిణా జేబొట్టూ,

జాల:— గిరికవికీజై! గిరికవిటోపీకీ జై!

గిరి— శ్రీమంగళంగజాలయ్య యుహన్యాస చక్రవర్తికీజై

గిరి:— శ్రీమద్వ్యాకరణ చక్రయుక్తి విరక్తి కవిజీకిజై

సూరా:— (ప్రవేశించి) ఇక జేజేలు చాలించుకొని కదలండి పల్లిమరుగారూ...?...

పోలీసు:— సక్రమముగా రాకపోతే సంకెళ్ళు వేయాల సొస్తుంది.

గిరి:— వేయాలసిందే వెధవకు

సూరా:— గ్రంథాలతోసహా కదలిరాకపోతే నీటోపీలు గీపీలు కదలిపోతవిసుమా!

గిరి:— నేనుకూడా పూర్ణమనే అంటున్నాను.

జాల:— గమ్మనమంటే మొందుకురానూ, బతకణంగా వస్తాను. టోపీలతోసహా వస్తానుపదండి

(తెరవాలును)



విద్యాపతి

7

(భానుకవి పీడితవ్యాకరణముతో నిర్జన ప్రదేశానికి ప్రవేశిస్తూ) తావు లేదు. నిలచుటకుకూడా తావు లేదు. మదీయ భారత భూభాగముపై నాకూ నాకలమునకూ నాకులమునకూ తావు లేదు. ఈబీద జనాదరణీయ సూన్య ప్రపంచానీకములో ఈ సాహిత్య వృద్ధి హీనప్రపంచములో, నాకు తగిన స్థానము లేదు. అందుకే యశాంతి మయప్రపంచమైపోయినది. గనుకనే దగామయ ప్రపంచమైపోయినది, స్వార్థమయ ప్రపంచమయిపోయినది. మరచితిని, నరసంచారము లేని యీ రుద్రభూమికి నిశీథమున పడి యెట్టులొచ్చితినీ! ఎందుల కొచ్చితిని. ఆదరించువారు లేకవచ్చితినా! లేక యగచాట్లు పడలేక వచ్చితినా! మతిపోయి వచ్చితినేమో లేకపోతే యాయువుతీరిన వారలు రావలసిన భయంకరభూమికి యేగతి రాగలుగుతానూ...?

ఇదియొక రుద్రభూమి యెపు ♦ డియ్యది యూరికి యుత్తరంబుగా
విధినియమానుసారముగ ♦ వికృతరూపము దాల్చి దీక్షతో
కదలకనుండు, భూతనవా ♦ కారిణియాచు విరాగులైనవా
రధికముగా స్మరించికొని ♦ యాడెదరెంతయు దూర దృష్టితో

ఆ భూమికంటె యీ రుద్రభూమియే నయము...

ఇతరుల మహాభాగ్యము గని ♦ యీర్ష్యయు యీవ్రులు
స్వార్థమెంచి యు
ల్లతల దయారసము జారగ ♦ హాయిగ జేయుదు పాన్పు
లారన్
చితుల మరిదరి జేరగ ♦ యీర్ష్యదుర్వాల కెన్నదేనియున్
వెతుకదు తప్పులొప్పులను ♦ వైక్షితసంబున కూళ్లట్లుగాన్.

ఈ క్షేత్రములో యెల్లరనూ వారచూచేది నోరు లేని యీ రుద్రభూదేవతయే! ఇక్కడనైనా కన్ను మూసి పడుకుందేమో కాస్త ప్రయత్నంచేసి చూస్తాను. (అని శేలపై వాలి యటునిటూ మసలుతూ నిద్రపట్టక లేచి) ఎందుకు నిద్రపట్టదే-

కను మూసి పడుకొను ♦ గాంతునటన్నను కావ్యకన్యకల్
వెనుకటిలాగుగా పిలచి ♦ వేయివిధమ్ముల వెంటనంటినా
మనసుచికాకు జేయుచు ద ♦ మారములోపడి పొర్లుచుండె, యే
మనగలవాడనే మరచు ♦ మార్గములో పడు
యెట్టులో కదా!

ఓ నా కావ్య పరిమళ కుసుమకుమారీ మణులారా!

ఎక్కడ నుంటిరో నలుగ ♦ కేగతినుంటిరో నన్ను వీడియే
దిక్కును పోతిరో చమట ♦ దీసి సృజించిన పితృదేవునై

పొక్కుచు యేమహాశకుని • పొత్తున జీవిత మెల్లబుత్తురో
చక్కని పద్యకావ్యసుమ • సంతతులాదరింప లేనిక౯.

ఇంకా నేను జీవించుట దేనికో నాకు బోధపడకుండా వున్నది.

చావని కీర్తినార్జనగ • జాలినకోమల కావ్యకన్యకల్
పోవగ యేటిలోకలసి • పోవకనుంటిని రుద్రభూమిపై
దైవమ! కోలుకొందునను • ధైర్యము లేదు వికాసహీనుక౯
త్రోవను చూపుమోయి యెటు • తోపదు కారణ
మేమిటో కదా.

అనతి కాలములోనే ప్రచురించి నిన్నెంతో గారాబముతో చూచుకుందామనుకుంటే ఖండకావ్యమా నీవైనా మిగిలియుండ లేక పోయావు కదా!

వెలగల కాగితాలపయి • వేడుకతో లిఖియించి కావ్యమా!
సలలితముద్రణాలయవ • సంత మహోత్సవ మేలడానికై
సెలవిడమండ నాకెరుక • జేయక నీవెటు పోతివో గదా
వలవలయేడ్వజేసినను • వక్రపరీక్షను జేయవచ్చునే.

నాకు మీకన్నా దిక్కెవ్వరున్నారూ...?

హంసవిధమ్ము శోధితవి • హారము సల్పగ జాలునట్టి స
ద్వంశములో జనించితివి • వంశకిశోరుని గాతువంచు దే

వాంఛజు లెందరో దలుప ♦ పాపమ దేలనో కావ్యకన్యకా
కంసులపాలి కేగితివె ♦ కర్తరుణంబు రవంతదీర్పకన్.

పొరపాటే ఇప్పుడేమి చేస్తాను.

పెదిమలు దాటుచో కృతులు ♦ పేరెముదీయు
నటంచు నెంచినే
నదివరకట్లుగాపరుల ♦ కందగనీక మనస్సమాధిలో
పదిలత జేసుకొన్నవ్రత ♦ భంగముగాక నె పోవుయుంతకీ
ప్రథమకరంబుచేసినది ♦ పాపముయెచ్చిన లాభమేమికన్.

ఇంతకూనారాత యీవిధంగా వుంటే యెవరేమి చేస్తారు.

మధురశరీరధారులగు ♦ మానవశ్రేష్టుల దృక్పథాలపై
నధిపతినై యొకానొకవు ♦ దక్కటనేడిటు రుద్రభూమిపై
యుధమునిలాగుపండితిని ♦ యాయువుతీరక యుండికూడ,నా
కథయెటులౌనొ రోతగ బి ♦ కారిని నైతిని జ్ఞానదాతనై.

మరియూ,

కలిగిన జ్ఞానభాగ్యమును ♦ కాస్తయినన్ హృదిదాచు
కోకయీ
తెలుఁగు జనాళికిఁ గడువి ♦ ధేయతతో సవరించియీయునీ
కలియుగ చిత్రగుప్తునకు ♦ కాలము చాలక పోయెనో రనా
కలమెటుపోయెనో కడకు ♦ కావ్యసుమా లెటవాలెనో కదా

తెరలో:— (పకపకలూ వికవికలూ)

నన్ను జూచినవ్వుతున్నారా! నవ్వండి యేమి చేస్తాను!

కవులు కలాలతో తమదు ♦ కావ్యసుమాలతో
కాగితాలతో
టవసరమైన వస్తువుల ♦ నన్నిటితో సహా పల్కుచుందురీ
భువి పయినంచు హేళనగ ♦ పూరుషులెందఱో చూచినవ్వనే
నెవరికి యేవిధంబుగను ♦ నేర్పుదు పాకపుం కీశిశాస్త్రతో

ఈ దిక్కులేని కవిని యాదరింపడానికి కాబోలును వొక స్త్రీమూర్తియా విర్భూతమై యీ వెనకే వచ్చుచున్నది.

నీలిముసుంగు వేసుకొని ♦ నిగ్గగచుక్కల చీరగట్టి మో
కాళులదాక మాసినవి ♦ కారపు జూలును వాలజేసి, భూ
తాలు చరించు భూమికీ య ♦ థావిధిగా చను దెంచు యీ దయా
శాలిని యెవ్వతో గద! వి ♦ చారముగా గనుపట్టుచున్న దే.

తల్లీ నీవు నా యాంధ్ర శ్రీ భారతి వా?

రత్నాం:— (ప్రవేసించి) కాను

భాను:— మరి యే భారతివి?

రత్నాం:— నేను యే భారతినీ గాను

భాను:— గాక దెయ్యానివా భూతానివా?

రత్నాం:— ఔను మిమ్మొక్కసారిదెచ్చిన దయ్యమునే

భాను:— నీవా?

రత్నాం:— ఔను నేనే

భాను:— ఇకనైనా నన్ను విడనాడకూడదమా?

రత్నాం:— వెనుకటి రక్కసినిగాను క్షమింపండి.

భాను:— వెనుకటిలాగు శీఘ్రముగానికి నాలో రక్తమాంసాలుకూడా లేవు నన్ను నీవే క్షమించి వదలిపెట్టిపో

రత్నాం:— పిల్లలు కలవరిస్తున్నారు.

భాను:— నేను తపిస్తున్నాను

రత్నాం:— నా యపరాధమును క్షమించి దయచేయండి

భాను:— (ప్రవేశించి) కవులు కఠినహృదయులు కారుగనుక యీ దురాశాపరునికూడా క్షమించండి. ఇవిగో మీ గ్రంథరాజములు. గ్రహించండి.

నూర:— ఈ చోరుడే మాయచేసి తీసుకొనిపోయినది

రత్నాం:— చూచి కవిగారు యమ్ముకోమని నారనినది యీ నీచుడే.

జాల:— కవిగారి మాటవిని పదహారురూపాయలకు కొనినది యీ పనికిమాలిన వర్లీపరుగారే క్షమించి నా పద

హారురూపాయిలూ నాకిచ్చి మీా పుస్తకాలను మీారు గ్రహింపండి.

భాను:— త్రికరణశుద్ధిగా క్షమించాను

నూరా:— ఇవిగో నీ పదహారు రూపాయిలు నీవు పుచ్చుకొనిపోయి నీ మామూలు వ్యాపారమును నీవు చూచుకో. ఇకముందు కవులనుమాత్రం మోసం చేయవాకు.

భాను:— దాసీసబంధవిముక్త భారతదేశములో నీ యటువంటి గ్రంధప్రచురణ కర్తలువుంటే కవులు కోలుకోజాలకలుగుతారా జాలయ్యా! సరియైన గ్రంధప్రచురణకర్తలు బయలుదేరి తేనేగాని, భాషాభివృద్ధి కాజాలదు. ఈ నూరారెడ్డిలాగంటి భాషాభిమానులు ప్రబలమయి తేనేగాని కవులకు బ్రతుకుదెరువు లేదు. కవులూ, కర్షకులూ, గ్రంధప్రచురణ కర్తలూ యేకమై కృషిచేస్తేనేగాని అడుగున పడిపోతూన్న మన యాంధ్రభారతి సకలవిధములా విరాజిల్లలేదు. మరియూ మాధురాంధ్రగు భార్యలతో కవులు కాపురము చేయలేరని మనవిచేయుచున్నాను. గనుక సరళ హృదయముతో జీవిస్తే మంచిది.

నూరా:— కవి హృదయము పవిత్రమైనది.

జాల:— కరుణారసభరితులుగనుకనే బ్రతికిపోయాము

రత్నాం:— సుజనావనుడుగనుక నే యనుగ్రహింపబడినాను.

సూరా:— కవీజీ రేపే తమకు మహాసన్మానము యేర్పాటు గావింపవలసిన పనియొకటి పయినపడియున్నది. గనుక త్వరగా పోదాంపదండి.... (నిష్క్రమింతురు)

జాల:— (పోతూ) వేయిన్నూటపదహారు రూపాయలను కాజేసిన యీటోపీని మాడ్చి పారేయాలనని కసి కలుగుతున్నది. మాయదారిటోపీని మాడ్చినామాడదు కదా! హరి! హరీ! ఈదురాశాపరుడు టోపీకి యాహుతుడై పోవలసినదేనా! తనుపెట్టిన టోపీని తానే గ్రహించి బ్రతికిస్తాడేమో పోయి ప్రయత్నంచేసి చూస్తాను... (అనుచూ నిష్క్రమించును.)

(తెరవాలును)



8

(గిరికవిగారు షికారుకు పోతూండగా జాలయ్యగారు చూచి) గిరికవిగారూ! గిరికవిగారూ!!

గిరి:— ఓహో జాలయ్య సత్క్రేమరుగారా...!

జాల: చిత్తం !

గిరి:— పాలిస్తున్నావా...?

జాల:— కవులనుచూచి యేడుస్తున్నాను

గిరి:— ఏమి తీపరం,

జాల:— కావలసినంత తీపరం.

గిరి:— సరే యిప్పుడేమంటావూ.?

జాల:— మీా టోపీకో నమస్కారం! మీాకోనమస్కారం పెట్టి యిక మీాతో యే వ్యవహారచిక్కులూ లేకుండా యింతటితో తెగదెంపు చేసుకొంటానంటున్నాను.,

గిరి:— మంచిదేగా !

జాల:— నా పదహారు రూపాయలూ నాకిచ్చి వారి పుస్తకాలు వారు తీసుకున్నారు.

గిరి:— మంచి సమాచారమే

జాల:— ఇక మీ సమాచారమే మిగిలినది.

గిరి:— అంటే ?

జాల:— మీరుకూడా మీ టోపీని గ్రహించి నా వేయి న్నూటపదార్ల రూపాయలూ నాకిస్తే బ్రతుకుతాను.

గిరి:— లేకపోతే భావిలో దూకుతావా!

జాల:— ఇంకా మీచేత టోపీని పెట్టించుకొనిన తరువాత ప్రజలలో తిరుగజాల గలుగుతానా—?

గిరి:— దూకితే చిక్కే వొదలుతుందిలే పో !

జాల:— అంతేగాని మీ టోపీని మీరు గ్రహించినా వేయి న్నూటపదార్లూ నాకీయరన్నమాట.

గిరి:— ఇయ్యాను. నీ దిక్కున్నవారికి పోయి చెప్పుకో

జాల:— చెప్పుకొంటే చెప్పుతీసుకొని తన్నుతారుకూడాను.

గిరి:— గనుక యికనైనా నోరు మూసుకో.

జాల:— ఇంతకన్నా చెడిపోయేదేమున్నది. పోతాను మీ టోపీని మీరు తీసుకోండి.

గిరి:— పెట్టడమే నావంతుగాని తీసివేయడం నావంతు కాదు.

జాల:— ఇట్లు యెంతమందికి పెట్టినావు స్వామీ

గిరి:— లక్షాతొంబై మందికి పెట్టినాను.

జాల:— మీా మర్మం కానలేకపోయాను స్వామీా!

గిరి:— మానవునకు దురాశ వుండకూడదు.

జాల:— కనుకనే చెడిపోయినాను.

గిరి:— అదిగో భానుకవి యేనుగుపై నెక్కి వూరేగుతూ పోతున్నాడు.

జాల:— ఇక నీవు యిచ్చేదీ లేదూ చచ్చేదీ లేదు భానుకవి సన్మానమహోత్సవానికైనా పోయి వస్తాను

గిరి:— నేను కూడా వస్తానులే పదా.

జాల:— టోపీలు పెట్టడానికి మీారు రాకపోతే యెట్లా?

గిరి:— అక్కడ పేలితే కవడపెట్టుకూడా పెడతాను.

జాల:— పెదుదువుగాని లే

గిరి:— పడిశావు లే......

జాల:— టోపీలు కావాలా టోపీలూ కానరాని టోపీలు, మరువరాని టోపీలు, మాయదారిటోపీలు, గిరిగారి టోపీలు కావాలా టోపీలోయమ్మ టోపీలు (అంటూ నిష్క్రమించును.)

(తెరవాలును)



విద్యాపతి

9

(విజయశంఖారావములు పూరింపుచుండ నూతన వస్త్రాలంకృతుడైయున్న భానుకవికి సూరాస్త్రీగారు లేచి పూలమాలను వేయుచూ) మహాజనులారా! కవితయనగా నెటువంటిదో, కవియనుటకు తగిన యోగ్యులెవరో కవితాస్థానమెటువంటి పవిత్రవంత మైనదియో, కవితనూ, కవినీ, కవితాస్థానమునూ గుర్తించి ప్రవర్తించిననాడు మనమెట్టి మహార్దశను పొందగలుగుదుమో, గుర్తింపనినాడు యింకా యెట్టి యధోగతికి పాలగుదుమో యను విషయములను గురించి యిదివరకే కొలదిగా వివరించియున్నారు ఇక మిగిలిన అంత్య సందేశములనుకూడా మనకు అందజేయ నున్నారుగనుక నిశ్శబ్దముగా వినవలయు నని మనవిజేసుకొనుచున్నాను.

రత్నాం:— మహిళలకుకూడా తగిన సందేశ మీయవలయు నని నా ప్రార్థన.

జాల:— టోపీకవులనుగురించికూడా మహాప్రభూ

గిరి:— ఏడిశావులే యికకూర్చో!

నూరా:— ఎక్కువగా వాగితే సభలోనుంచి మీరు లేచి పోవాలసుంటుంది. తెలుసునా?

భాను:— (లేచి) పవిత్రమైన యీ మహాపట్టణమునకు వివిధ ప్రాంతములలోనున్న భాషాభిమానులూ వివిధ గ్రంథ ప్రచురణకర్తలూ, కవులూ, పండితులూ, చలనచిత్ర నిర్మాతలూ, పత్రికాసంపాదకులూ దయచేసి యీ యర్భకునకు విద్యాపతియను బిరుదమొసంగి భూరి సన్మానము గావించినందులకు కృతజ్ఞతాపూర్వక మగు ధన్యవాదాలు సభకు సమర్పిస్తున్నాను.

ఎల్లరు:— (జేజేలు కొట్టుదురు)

భాను:— మరియు నో బుధజనులారా! మీరంతా వొక్క విద్యాపతిని గౌరవించినంత మాత్రముననే భాషా లలామకు పన్నె కలిగినదని తలుపబోకుడు కారణము నన్మానించిన విద్యాసాగరులూ, కవిసార్వభౌములూ, వేనకువేలమంది మరుగున పడియున్నారు. గనుక వారికికూడా యేనాడుమనము ప్రముఖ స్థానమును యీయజాల గలుగుదుమో యానాడే దేశము విద్యాభిముఖమై విరాజిల్లిపోగలదని నా ప్రథమ సందేశము.

జాల:— ఈ గిరిరావుగారుకూడా విద్యాసాగరులే కనుక ప్రముఖస్థాన మీయాడిసార్!

గిరి:— టోపీలన్నీ తీసివేసి [illegible] పోలీస్ స్టేషనైనా ఉన్నారులే......

నారా:— కష్టమొచ్చినప్పుడు [illegible] ఉంది హింసా స్థానము తెలుసునా?

భాను:— [illegible] జాలయ్యలాగంటి [illegible] కొందరు కవు లకు [illegible] చేయుచూ పోలీసులు ధరించుకొని [illegible] ప్రయోజన కరమైన [illegible] కవులు అంద చేయు లేక పోయినారు. ఇకనైనా గమనించి వ్యాపారు లంతా కవులను సంతృప్తి పరిచినచో భాషాపోషణ [illegible] జరుగగలదని నా ద్వితీయ సందేశము,

గిరి:— ముఖము [illegible] పోయిన దేమోయ్ జాలయ్యా!

జాల:— [illegible] నీ ముఖముకూడా జెలస్తానికి పో తుంది లే

భాను:— [illegible] వెనకనేలు [illegible] పోలీసులకేమాత్రమునూ స్థానమీయరాదు. అందు వలన భూకంపములు కలుగగలవని నా తృతీయ సందేశము.

జాల:— చూచావా!

గిరి:— పదిశావ్రలే కూర్చో

భాను:— మహిళలు విద్యావతులు కాని హేతువచేత చాలా యనర్థకములు కలుగుతున్నవిగనుక. వారిని కూడా విద్యావంతురాండ్రనుగా చేయుటయే మన బోటివారికి ముఖ్యావసరము.

మహిళలు:— ... జేజేలు ... ...

భాను:— ఈనాడు రైతులు చాలామంది వృత్తులలో శ్రేష్ఠమైన వృత్తియగు వ్యవసాయవృత్తిని నిరసించి పట్నవాసాలకు చేరి వ్యాపారార్థతకొరకూ పదవులకొరకూ, రాచకీయ విప్లవసంబంధ బాంధవ్యాలకొరకూ ప్రాకులాడుతూ వుభయభ్రష్టులై పోతున్నారు. గనుక ఇకనుంచీ ప్రభుత్వోద్యోగాతిరేకసంస్థలతో జోక్యమును కలుగచేసుకొని చికాకుపడక నిర్విచారముగా యధికాహారోత్పత్తికి మూలకారకులై వక్రమవు ధరలకు యందచేయుగలరని నా తుది సందేశము.

ఎల్లరు (జేజేలు)

మంగళంమహత్

సమాప్తము

(తెరవాలును)

శ్రీశ్రీశ్రీ

రామా ప్రెస్, విజయవాడనందు, ముద్రింపఁబడెను.

ఖా ను

త్రిజగములను గజగజవణకించి విజయము సడసిన
త్రివర్ణకలమా నిరుత్సాహపడకే స్వతంత్రకలమా ||త్రి||
సత్యాగ్రహాలతో కలసి శాంతిసమరము పోరాడిన
సువర్ణకలమా దిగులుదేలనే మాకీర్తికలమా ||త్రి||
హాలము గ్రహించి హాలమును దున్నియున్న వస్త్రముల
యందించే నీయన్నదమ్ములను మరువక
తెలుంగుకలమా ||త్రి||

ఖా ను

వెలిగితే మావలనె వెలగాలి విజ్ఞానజ్యోతులు
పగిలితే మావలనె పగలాలి శత్రుద్రోహులకంఠె ||వె||
ఆంధ్రశూరుల యుక్తి, ఆంధ్రవీరుల శక్తి, ఆంధ్రబాపుటకీర్తి
నిలచితే మావలనె నిలువాలీ యుగయుగాలదాక
సోదరా తొలగితే మావలన తొలగాలీ ||వె||

గి రి

టోపీ నీమహిమలు తెలుపగతరమే ఓనాటో
పీ నీబలమును పొగడగతరమే బుడిడీటోపీ ||టో||
నమ్మినవారల నెత్తినకెక్కి నటనముచేసెడి టోపీ
నీ పేరు తలచితె మహాతీపి నీ సేవలుచేసితె హాక్షి
నీదాపుగోరితే సాక్షి నిన్నువధరించితె మోక్షమోటోపీ ||టో||

హా ర తి

హారతులివిగో భారతి విజయహారతులివిగో భారతి
విద్యావతులను జేసి తనయులవికసింపగ జేసెడియాంధ్ర
భారతీ విజయహారతులివిగో ||హారతి||

తప్పొప్పుల పట్టీ

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
11	1		
12	7	కూలదండిక	కూలబడుండక
	8	డాల్పితి	రాల్పితి
	10	స్వాభావు	స్వభావ
13	2	మొఘదుతూన్న	యెగురుతూన్న
	16	సలదమ్మ	పలదయ్యో
14	11	వేలెనా	వేలైనా
		వేవైనా	వేమైనా
15	12	బొచ్చ	బొచ్చు
16	4	మొదలె	మొదవె
	9	సరదోతి	సరతోలి
18	7	డెక్టెడొ	డెక్టెటొ
	18	నుంచేర	నుచేర
19	3	సంపదదారులును	సంపదాదులును
	10	జేస్తు	చేస్తూ
23	5	పాటలు	పాట్లలు
30	20	సరమొసె	సరమొస్తే
35	14	గానుంనుచు	గానుంచిచి
39	11	కెందురు	కెందుపు
47	2	యిని	యని
51	11	భాను	జాల

V. R...